NILE LIMITED

PLOT NO. 24 A/A, MLA COLONY, ROAD NO. 12, BANJARA HILLS,
HYDERABAD - 500 034, INDIA Phone : +91 40 23606641
E-mail : ho@nilelimited.com website : www.nilelimited.com

An ISO 9001 Company
CIN : L27029AP1984PLC004719

25th November, 2025

To,
The Corporate Relations Dept.
BSE Ltd.,
P.J.Towers, Dalal Street, Fort,
MUMBAI – 400 001.

Scrip Code: 530129

Dear Sir,

Sub: Newspaper cuttings of the special window for Re-lodgement of transfer requests of physical shares.

Please find the enclosed newspaper cuttings of the advertisement of the special window for Re-lodgement of transfer requests of physical shares in Prajasakti (Telugu) and Financial Express (English).

Thank you,

For NILE Limited

Rajani Kamatham

Digitally signed by Rajani Kamatham
Date: 2025.11.25 14:24:05 +05'30'

NILE LIMITED
Hyd-34.
Rd. No.-12, Banjara Hills

Rajani K
Company Secretary
FCS-8026

Labour codes to simplify laws & expand social security coverage

DIVYA BAWEJA

THE MINISTRY OF Labour and Employment has announced the implementation of the four Labour Codes with effect from November 21 2025. The rollout of new Labour Codes represents a path-breaking policy reform to modernise the extant labour laws and protect the vulnerable sections of the workforce, which typically get excluded from the social security net.

The Labour Codes reforms are driven by three key objectives, i.e. simplifying compliance, streamlining enforcement and modernising outdated laws.

By consolidating 29 labour laws into four comprehensive Codes, the government has sought to create a unified and coherent legal framework

By consolidating and rationalising 29 central legislations into four comprehensive codes, viz. the Code on Wages, 2019; the Code on Social Security, 2020; the Industrial Relations Code, 2020; and the Occupational Safety, Health and Working Conditions Code, 2020 — the government has sought to create a unified and coherent legal framework that replaces the earlier fragmented and overlapping statutes and drives labour reforms for Aatmanirbhar Bharat. The codes emphasise uniform definitions (such as "wages,""employee,"and "establishment"), harmonised compliance mechanisms, and a technology-driven approach to registration, inspection, and reporting. This shift is not merely administrative; it signals a philosophical change. Where the older laws were enacted more for factory floors and permanent employees, the new codes extend protections to a broader spectrum — including gig workers, platform workers, fixed-term employees, dock workers, plantation workers, mine workers, etc. and those working under new-age digital arrangements.

The code on Social Security, 2020, is particularly noteworthy. Until now, workers earning through apps or digital platforms existed in a regulatory grey zone — neither being considered as traditional employees nor self-employed entrepreneurs. The code on Social Security, 2020, bridges this gap by defining "gig" and "platform" workers (i.e. those driving cabs for app-based aggregators, delivering food and groceries, or offering freelance digital services) for the first time. This recognition lays the foundation for social protection schemes that address the realities of today's fluid labour market.

The social security code empowers the Central government to frame schemes for gig and platform workers relating to life and disability cover, accident insurance, health and maternity benefits, old-age protection, and other welfare measures. It also introduces a mechanism where aggregators and digital platforms contribute a small percentage (1–2%) of their annual turnover to a Social Security Fund dedicated to these workers.

This is a monumental step for the younger workforce, which often prioritises autonomy over long-term security. This certainly marks a critical step forward as India's 15 million-strong gig workforce, which is projected to triple by 2030, will have access to basic social protection without sacrificing their flexibility under the new labour codes. By providing a social safety net that travels with the worker, regardless of the employer or platform, the code aligns with the new generation's mobile, multi-job career paths. It also bridges the gap between formal and informal work by recognising that flexibility should not come at the cost of basic protections.

The Codes boost entrepreneurship by easing compliance, simplifying registration, and enabling unified digital filings

The Codes also complement India's broader skill development mission. The Occupational Safety, Health and Working Conditions Code (OSH Code) mandates that employers ensure safe and decent working conditions even in non-traditional setups, such as remote or field-based work.

Meanwhile, the Code on Wages guarantees a national floor wage and gender-neutral pay structures, ensuring fair compensation across industries. Equally important is how the new regime under Labour Codes encourages short-term and fixed-term employment, enabling companies to hire youth for project-based or seasonal work without denying them statutory benefits like provident fund, pro-rata gratuity, and leave encashment. This flexibility benefits both sides — companies get a responsive workforce, and young professionals gain exposure, skill diversity, and formal recognition of their work experience.

The implementation of new Labour Codes along with other initiatives like the Skill India Mission, Digital India, and Pradhan Mantri Kaushal Vikas Yojana & Pradhan Mantri Viksit Bharat Rozgar Yojana shall create an ecosystem that connects employability, security, and opportunity - three pillars critical for India's youthful workforce. Many young Indians today are not just job-seekers but job creators, building startups, freelancing, or offering services on online platforms. The Labour Codes acknowledge this entrepreneurial spirit. By simplifying registration and compliance norms for small establishments and startups, and introducing unified digital filings, the new regime reduces bureaucratic friction. This simplification is vital for young entrepreneurs who value agility and wish to formalise their operations without navigating complex, overlapping regulations.

Moreover, the universal definition of "wages" and unified registration process make it easier for start-ups and small firms to ensure compliance transparently, thereby extending basic rights and benefits to interns, apprentices, and young hires who are often the backbone of such ventures.

Beyond economics, the Codes emphasise the dignity of work — a principle that resonates deeply with the new generation. Whether one is coding for a start-up, delivering via an app, or working remotely from a small town, the framework aims to ensure basic safety, fair pay, and respect for one's contribution. The OSH Code's emphasis on health and safety standards, even for workplaces in emerging sectors, sends a clear message that all work is valuable, and every worker deserves protection.

The Codes also invite a collaborative model, where industry, government, and digital platforms work together to design innovative welfare schemes — perhaps using technology to track work hours, link benefits to Aadhaar, or provide insurance and pension options.

The new Labour Codes represent India's recognition that the future of work is already here — decentralised, digital, and dynamic. For the country's young workforce, these reforms offer not just protection but empowerment. By balancing flexibility with fairness, and innovation with inclusion, India has taken a decisive step towards a labour ecosystem where every youth, whether a gig worker or an entrepreneur, can pursue opportunity with dignity and security. In that sense, the Codes are more than just a legal reform; they are a promise to ensure that India's demographic dividend translates into a sustainable, equitable future of work. The implementation of Labour Codes marks a significant shift for organisations and employees in India, empowering and safeguarding the rights of the workforce while promoting Ease of Doing Business and driving the nation's economic growth, and aligning labour practices with global standards.

(The writer is Partner, Deloitte India)

Gig workers' security net: Code offers hope, but reality awaits

ANSHUL PRAKASH & KRUTHI N MURTHY

THE GIG ECONOMY in India has outpaced traditional forms of businesses, powered by delivery partners, drivers, technicians, creators and freelance professionals working with platforms and startups. For years, this workforce operated outside traditional labour protections. Until 21 November 2025, except in a few states, gig and platform workers had no formal entitlement to social security, minimum wages or protection from sudden disengagement.

The Code on Social Security, 2020 (Code), which has been brought into force, changes this landscape. It formally recognises gig and platform workers and authorises the Central and state governments to create schemes offering life and disability cover, accident insurance, health and maternity benefits, old-age protection and other welfare measures. Aggregators must contribute between 1 to 2% of their annual turnover, capped at 5% of the amounts paid to gig workers, to a dedicated social security fund. The framework is significant, but its practical impact will depend heavily on how the proposed schemes are structured and implemented.

It is important for organisations to note that while the Code formally acknowledges gig and platform workers, it stops short of giving them the same protections as regular employees

Lack of clarity

The Code defines a "gig worker" as someone working outside a traditional employer–employee relationship, and a "platform worker" as a person performing services through an online platform. However, the Code does not clarify what "outside traditional employment" means. This lack of precision can lead to disputes about who is genuinely a gig worker and who may actually be an employee performing core functions under considerable control and supervision. Platforms with strong algorithmic oversight, performance ratings and penalties may blur the line between independent contractors and dependent workers, inviting inconsistent interpretations across industries.

Limited benefits and not equivalent to job

It is important for organisations to note that while the Code formally acknowledges gig and platform workers, it stops short of giving them the same protections as regular employees. The proposed schemes may provide important welfare benefits, but the Code does not mandate minimum wages, paid leave, job security, severance, protection from arbitrary termination, or prescribe entitlement to gratuity or other long-term benefits. In effect, the Code offers a safety net but does not elevate gig workers to the status of employees. The substance of their protection will depend entirely on the future Central and State schemes, which are yet to be notified.

The framework holds importance, yet its real impact will largely hinge on the design, execution, and effectiveness of proposed schemes

State laws and Code

Before the Code became effective, a few states had already taken the lead in regulating gig and platform work. Rajasthan enacted the Platform-Based Gig Workers (Registration and Welfare) Act, 2023, and Karnataka issued the Karnataka Platform-Based Gig Workers (Social Security and Welfare) Ordinance, 2025. Both frameworks. These states took early initiative to establish state-level welfare boards, mandate registration of aggregators, and require contributions to state-managed welfare funds, but their laws now coexist with the newly effective national framework under the Code. This overlap presents significant questions for platforms operating across India. The Code provides for a centralised social security fund, while states like Rajasthan and Karnataka maintain separate state welfare funds under their statutes. This dual structure raises several concerns: whether aggregator contributions made under state laws will be offset against the central contribution or whether platforms may end up paying twice. It is also unclear if workers will be entitled to benefits under both systems or whether the central framework will eventually replace or override the state laws. Unless harmonised, this could create a fragmented compliance landscape, particularly for national aggregators that must navigate different obligations depending on the state.

Impact on platforms and workers

Although the aggregator contribution of 1 to 2% of turnover appears modest, it may significantly affect platform margins. Platforms may respond by passing costs to customers through higher service charges, reducing earnings or incentives for workers, or restricting the number of gig workers they engage. This may unintentionally reduce gig opportunities or lower take-home incomes for workers. The introduction of social security is welcome, but it may come with trade-offs that alter the economic model that allowed the gig economy to scale rapidly.

Khaitan comment

The SS Code being in force marks an important shift in India's approach to gig and platform workers. It provides a long-awaited framework to extend basic social security to a segment of the workforce that has traditionally lacked protection. However, the Code is only a starting point. The effectiveness of this initiative will depend on the design of the forthcoming schemes, the clarity provided on state–central interactions, and the ability to implement the regime without undermining the advantages of gig work.

Gig work grew partly because of its flexibility, autonomy and ease of entry. Formalising the sector through social security contributions and welfare obligations is necessary, but it must be balanced with preserving the flexibility that workers and businesses value. The risk is creating a system that imposes regulatory and financial burdens without granting gig workers the full rights and protections of employment.

Accordingly, the schemes to be prescribed by the respective governments will determine whether the SS Code becomes a meaningful step towards fairness for gig workers or a well-intentioned reform that fails to address practical realities.

(Prakash is Partner and Murthy is Principal Associate at Khaitan & Co)

Isro plans launch of US communication satellite in Dec

ISRO WOULD LAUNCH a US communication satellite using LVM3 rocket on a commercial basis next month, the space agency's chairman V Narayanan said on Monday.

Narayanan, who delivered the keynote address on the occasion of 68th Annual Day celebrations of Indian Railways Institute of Signal Engineering and Telecommunications (IRISET) here, also said the country's space programme would be on par with any other advanced nation in terms of launches, satellites and others by 2040.

"Launch date is not yet decided. It will be next month. It is a communication satellite, we are planning to launch. A commercial basis communication satellite we are going to launch using our LVM3 (Launch Vehicle Mark - III), vehicle," he told reporters on the sidelines. He clarified that it is not a collaboration mission, but an American satellite would be launched on a commercial basis. **PTI**

ప్రజాశక్తి
ప్రతి అక్షరం ప్రజల పక్షం

తిరుపతి
మంగళవారం 25 నవంబర్ 2025

అక్రమ సస్పెన్షన్లు తక్షణమే రద్దు చేయాలి

- నేడు ఆర్‌టిసి డిపోల ఎదుట నిరసనలు
- ఎస్‌డబ్ల్యుఎఫ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఏలూరు ఆర్‌టిసి డిపోకు సంబంధించిన పెట్రోల్ బంకులో జరిగిన అవకతవకల్లో అసలు దోషులను వదిలి సంబంధం లేని వారిని అక్రమంగా సస్పెండ్ చేశారని స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ పేర్కొంది. అక్రమ సస్పెన్షన్స్ ఎత్తి వేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 25న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆర్‌టిసి డిపోల ఎదుట వీధి నాటకాల రూపాల్లో నిరసనలకు పిలుపునిస్తున్నట్లు ఎస్‌డబ్ల్యుఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అక్రమ సస్పెన్షన్స్‌లో ఆర్‌టిసి ఎస్‌డబ్ల్యుఎఫ్ అధ్యక్షులు సుందరయ్యను కక్ష సాధింపు ధోరణితో విధుల్లోంచి సస్పెన్షన్ చేశారన్నారు. అన్ని రకాల ప్రమాణాలను పశ్చిమ గోదావరి జిల్లా డిపిటిఒ,విజయవాడ జోన్ అధికారులు ఉల్లంఘించారన్నారు. అక్రమ సస్పెన్షన్‌లను ఎస్‌డబ్ల్యుఎఫ్ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సస్పెండ్ చేసిన ఉద్యోగులను తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

వక్ఫ్ ఆస్తుల నమోదుకు గడువు పొడిగించాలని కేంద్రానికి లేఖ

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

రాష్ట్రంలో వక్ఫ్ ఆస్తుల వివరాలు సెంట్రల్ పోర్టల్‌లో నమోదు చేసేందుకు గడువు పొడిగించాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లేఖ రాసినట్లు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్‌ఎమ్‌డి ఫరూక్ తెలిపారు. వక్ఫ్ ఆస్తి వివరాలను సెంట్రల్ పోర్టల్‌లో అప్‌లోడ్ చేసేందుకు గడువు డిసెంబరు 5వ తేదీతో ముగియనుందన్నారు. రాష్ట్రంలో 4,748 రిజిస్టర్, 10 వేల వరకూ రిజిస్టర్ కాని వక్ఫ్ ఆస్తులున్నాయని సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటి వరకూ రాష్ట్ర వ్యాప్తంగా 3,100 ఆస్తుల వివరాలను అప్‌లోడ్ చేసినప్పటికీ సాంకేతిక సమస్యల కారణంగా వచ్చే నెల 5వ తేదీలోపు పూర్తి చేయలేకపోతున్నారని, రిజిస్టర్ కాని ఆస్తుల అప్‌లోడ్ చేయడం సాధ్యం కాదని కేంద్రం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. గడువు మరో 12 నెలలు పొడిగించాలని కేంద్రాన్ని కోరారన్నారు.

పవన్ కల్యాణ్‌కు రోడ్ల సెగ..!

- ఏలూరు జిల్లాలో డిప్యూటీ సిఎం పర్యటనలో జనం నిరసనలు
- పోలీసులు అడ్డగించడంతో రహదారిపైనే ఆందోళన
- లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

గంగవరం గ్రామానికి రోడ్డు వేయాలంటూ నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి

డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌కు రోడ్ల సెగ తగిలింది. అధ్వానంగా తయారైన తమ గ్రామాలకు రోడ్లు వేయాలంటూ ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలంలోని పలు గ్రామాల ప్రజలు రోడ్డెక్కి నిరసనకు దిగారు. ఏలూరు జిల్లా ద్వారకాతిరుమల మండలం ఐఎస్.జగన్నాథపురంలో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ సోమవారం పర్యటించారు. ప్రత్యేక విమానంలో రాజమండ్రి చేరుకున్న ఆయన రోడ్డుమార్గం గుండా కొయ్యలగూడెం మండలం రాజవరం చేరుకుని, అక్కడ నుంచి ఐఎస్.జగన్నాథపురం వచ్చారు. గంగవరం గ్రామంలోని రహదారి దాదాపు ఒకటిన్నర కిలోమీటర్లు దెబ్బతిందని, దశాబ్దాల తరబడి రోడ్డు వేయడం లేదని ఈ సమస్యను తెలియజేసేందుకు పవన్ రాజవరం చేరుకునేసరికి ఆ గ్రామానికి సుమారు 200 మంది తరలి వచ్చారు. డిప్యూటీ సిఎంను కలవకుండా పోలీసులు వారిని అడ్డగించడంతో గ్రామస్తులు రహదారిపైనే బైఠాయించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తిమ్మన్నకుంట, గంగన్నగూడెం, సీతంగులు, కృష్ణంపాలెం, గవరవరం గ్రామాల మధ్య ఉన్న దాదాపు తొమ్మిది కిలోమీటర్ల రహదారి గత 20 సంవత్సరాలుగా వేయలేదంటూ ఆయా గ్రామస్తులు పవన్‌ను కలిసేందుకు వచ్చారు. వీరిని సైతం పోలీసులు అడ్డగించారు. దీంతో వారంతా అక్కడే ఉండి నిరసన తెలిపారు. పవన్ కల్యాణ్ తిరుగు ప్రయాణంలో ఆయా గ్రామస్తుల నుంచి వినతిపత్రాలు స్వీకరించి రోడ్ల త్వరితగతిన వేసే బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం తరహాలో డిప్యూటీ సిఎం పవన్ పర్యటనలోనూ పోలీసులు గ్రామాల్లో బారికేడ్లు నిర్మించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రోడ్డుమార్గం గుండా రాజవరం చేరుకున్న డిప్యూటీ సిఎం రూ.1.5 కోట్లతో మరమ్మతు చేసిన లక్ష్మవరం - పొంగుటూరు రోడ్డును పరిశీలించారు. అనంతరం రాజవరంలో కారుదిగి పవన్‌కల్యాణ్ కొంతదూరం పాదయాత్రగా నడిచారు. జనం పెద్దఎత్తున రావడంతో తోపులాట జరిగి మళ్లీ కారులోకి వెళ్లి ప్రయాణం సాగించారు. ఐఎస్.జగన్నాథపురంలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన రహదారి నుంచి గుడిపైకి రూ.3.70 కోట్లతో నిర్మించనున్న తారురోడ్డుకు, ఆలయంలో రూ.3.50 కోట్లతో నిర్మించ తలపెట్టిన ప్రదక్షిణ మండపానికి శంకుస్థాపన చేశారు. ఆలయ అభివృద్ధి పనులకు గతంలో ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం నుంచి మంజూరు చేయించిన 30 ఎకరాల భూమికి సంబంధించిన పత్రాలను ఆలయ అధికారులకు అందించారు. రాజవరం గ్రామంలో 60 మీటర్ల పొడవున నియమించిన మ్యాజిక్ డ్రెయిన్‌ను పవన్‌కల్యాణ్ పరిశీలించారు. అక్కడ నుంచి రోడ్డుమార్గం గుండా రాజమండ్రి చేరుకున్నారు. డిప్యూటీ సిఎం తన పర్యటనలో ఎక్కడా మీడియాతో మాట్లాడకుండానే వెళ్లిపోయారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి నాదెండ్ల మనోహర్, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎంఎల్‌ఎలు మద్దిపాటి వెంకటరాజు, బొమ్మిడి నాయకర్, చిర్రి బాలరాజు, బడేటి చంటి, పత్సమట్ల ధర్మరాజు, పులపర్తి ఆంజనేయులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో పెనుమల్లి మధు

కార్పొరేట్లకు అమరావతి తాకట్టు

- సిపిఎం నేత పెనుమల్లి మధు ధ్వజం

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్ర రాజధాని అమరావతి నగరాన్ని రూ.66,350 కోట్ల అప్పుతో నిర్మించి కార్పొరేట్లకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాకట్టు పెడుతున్నారని, రాష్ట్రాన్ని అదానీప్రదేశ్‌గా మార్చేస్తున్నారని సిపిఎం మాజీ పార్లమెంట్ సభ్యులు పెనుమల్లి మధు ఆగ్రహం వ్యక్తంచేశారు. తిరుపతి యశోదానగర్‌లోని సిపిఎం కార్యాలయంలో సోమవారం ఉదయం పెనుమల్లి మధు మీడియాతో మాట్లాడుతూ పట్టణ ప్రాంతాల్లో రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్ తదితర ప్రజా సౌకర్యాలు అన్నింటినీ ప్రైవేట్ సంస్థలకు అప్పజెప్పుతూ రాష్ట్రానికి తీవ్ర నష్టం చేకూరుస్తున్నారని విమర్శించారు. ఐదేళ్లు ...

సిఎం వద్దకు చర్చలకు వెళ్లాలంటే.. ఆందోళన విరమించాల్సిందే..

- బల్క్‌డ్రగ్ పార్కు వ్యతిరేక మత్స్యకారులతో హోం మంత్రి అనిత

ప్రజాశక్తి - నక్కపల్లి (అనకాపల్లి)

బల్క్ డ్రగ్ పార్కు సమస్యపై సిఎం చంద్రబాబు నాయుడు వద్దకు వెళ్లి చర్చలు జరపాలంటే.. ఆందోళన విరమించాల్సిందేనని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మత్స్యకారులకు తెలిపారు. ... తనకు ప్రత్యేకమైన అభిమానమని, అందుకే ఆందోళన చేపట్టిన 16వ రోజుకే గ్రామానికి వచ్చానని చెప్పారు. రెచ్చగొట్టే వారిని నమ్మవద్దన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు చర్చలకు వెళ్లే ముందు ఆందోళన విరమించి వెళితే ఆయనకు గౌరవంగా ఉంటుందన్నారు. సిఎంతో చర్చలు జరిపిన తర్వాత నచ్చకపోతే మరలా యధావిధిగా ఆందోళన కొనసాగించుకోవచ్చునని తెలిపారు. దీనిపై మత్స్యకారులు కొంతమంది అంగీకారం తెలిపారు. కొంతమంది వ్యతిరేకించారు. ఆందోళన కొనసాగిస్తూ సిఎంతో చర్చలు జరిపితే బాగుంటుందని అభిప్రాయపడ్డారు. సమావేశ అనంతరం తిరిగి రాజయ్యపేటలోని ఆందోళన శిబిరానికి చేరుకున్న మత్స్యకారులు అక్కడ సమావేశమయ్యారు. పలు విషయాలపై చర్చించారు. మంత్రి అనిత సూచన మేరకు తాము తాత్కాలికంగా మంగళవారం నుంచి దీక్షలను విరమిస్తామని, ముఖ్యమంత్రితో చర్చలు విఫలమైతే యధావిధిగా రిలే దీక్షలు చేపడతామని స్పష్టం చేశారు. ఇదే విషయమై సాయంత్రం తహశీల్దార్ నరసింహమూర్తికి వినతిపత్రం అందజేశారు.

21 నుంచి రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

- జెవివి అధ్యక్షులు కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

జన విజ్ఞాన వేదిక (జెవివి) ఆధ్వర్యాన వచ్చే నెల 21 నుంచి 23వ తేదీ వరకూ కాకినాడ జెఎన్‌టియులో రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాలను నిర్వహించనున్నట్లు వేదిక రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. శాస్త్రీయ సమాజ ఏర్పాటు లక్ష్యంగా ఏర్పడిన జన విజ్ఞాన వేదిక గత 35 ఏళ్లుగా తెలుగు విద్యార్థుల కోసం ప్రతియేటా చెకుముకి సైన్స్ సంబరాలను పాఠశాల, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహిస్తుందని పేర్కొన్నారు. కాకినాడలో వచ్చే నెలలో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి చెకుముకి సైన్స్ సంబరాల్లో జిల్లా స్థాయిలో నిర్వహించిన సైన్స్ సంబరాల్లో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విభాగాల్లో మొదటి స్థానం సాధించిన టీమ్‌లకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు. విద్య, ఆరోగ్య, పర్యావరణ, వైద్య రంగాలకు చెందిన ప్రముఖులు, అధికారులు అతిథులుగా హాజరవుతారని చెప్పారు. జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు కె శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులకు రాత పరీక్షతోపాటు క్విజ్, ఎక్స్పెరిమెంట్ రౌండ్లు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఓషనోగ్రఫీ, ఇస్రో, ప్రముఖ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్స్‌కు చెందిన శాస్త్రవేత్తలతో ముఖాముఖి, వ్యాసరచన, విజ్ఞాన-వినోద యాత్ర వంటి అంశాలు సంబరాల్లో ప్రత్యేకతగా ఉంటాయని వివరించారు. ఈ సమావేశంలో ఉపాధి, శిక్షణ శాఖ మాజీ ఆర్‌జెడి వి తోదర్మల్, ఎఎస్‌యు అధ్యాపకులు ఎస్ బెనిన్ బాబు, సస్ ఆర్గనైజేషన్ కోశాధికారి కె యశ్వంత్, ప్రైవేటు టీచర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ సూర్యారావు, జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు శోభన్ బాబు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత లేదనే పేరుతో తిరస్కరణ

- కొనుగోలు కేంద్రం వద్ద పత్తి రైతుల ఆందోళన

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నాణ్యత లేదనే సాకుతో పత్తిని సిసిఐ అధికారులు కొనుగోలు చేయకపోవడంతో రైతులు ఆగ్రహించారు. నంద్యాల జిల్లా కేంద్రం అయ్యలూరు మెట్టవద్ద ఉన్న మురారి కాటన్ మిల్లు వద్ద ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వేల రూపాయలు ఖర్చు పెట్టి కొనుగోలు కేంద్రం వద్దకు పత్తిని తీసుకువస్తే తేమ అధికంగా ఉందంటూ కొనుగోలుదారులు, అధికారులు కొనుగోలు చేయకుండా తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిసిఐ ద్వారా జిల్లాల్లోని పత్తిని కొనుగోలు చేస్తామని మార్కెటింగ్ అధికారులు ప్రకటనలు చేసినప్పటికీ నాణ్యత లేదంటూ కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. అధికారుల తీరు సరైంది కాదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలు చేయకుంటే కొనుగోలు కేంద్రంలో కార్యకలాపాలను అడ్డుకుంటామని పలువురు రైతులు హెచ్చరించారు. దీంతో మురారి కాటన్ మిల్లు వద్ద కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. విషయం తెలుసుకున్న జిల్లా మార్కెటింగ్ అధికారి మిల్లు వద్దకు చేరుకొని రైతులతో చర్చించారు. న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. 12 శాతం కన్నా తక్కువ తేమ ఉండేలా రైతులు చూసుకోవాలని సూచించారు.

మిల్లు వద్ద ఆందోళన చేస్తున్న పత్తి రైతులు

గృహ రుణాల్లో ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు భళా..!

- 50 శాతానికి పెరిగిన మార్కెట్ వాటా
- క్రిఫ్ హై మార్క్ రిపోర్ట్

న్యూఢిల్లీ : గృహ రుణాల్లో ప్రయివేటు రంగ బ్యాంక్‌లు అధిక వడ్డీ రేట్లను వసూలు చేయడంతో రుణగ్రహీతలు ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల వైపు ఎక్కువగా మొగ్గు చూపుతున్నారు. దీంతో ఈ విభాగం రుణాల మార్కెట్‌లో ప్రభుత్వ రంగ బ్యాంక్ (పిఎస్‌బి)ల మార్కెట్ వాటా 50 శాతానికి చేరిందని ఓ రిపోర్ట్‌లో వెల్లడయ్యింది. ఇటీవల ఆర్‌బిఐ వరుసగా తగ్గించిన వడ్డీ రేట్లను ఖాతాదారులకు బదిలీ చేయడంలో ప్రయివేటు విత్త సంస్థలు సరిగ్గా స్పందించకపోవడంతో రుణగ్రహీతలు పిఎస్‌బిలను ఆశ్రయించి ఉండొచ్చని తెలుస్తోంది. తీవ్ర పోటీ కలిగిన ఈ రుణ మార్కెట్‌లో ప్రయివేటు రంగ బ్యాంక్‌లను ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు అధిగమించాయని క్రెడిట్ బ్యూరో సంస్థ క్రిఫ్ హై మార్క్ సోమవారం ఓ రిపోర్ట్‌లో వెల్లడించింది. సెప్టెంబర్ నాటికి కొత్తగా జారీ చేయబడిన మొత్తం గృహ రుణాల విలువలో పిఎస్‌బిల వాటా 50 శాతానికి చేరుకుందని తెలిపింది. ఆ రిపోర్ట్ వివరాలు... గృహ రుణాల జారీలో ప్రయివేటు రంగ బ్యాంకులను పిఎస్‌బిలు అధిగమించి మార్కెట్ లీడర్‌షిప్‌ను సాధించాయి. మొత్తం గృహ రుణాల మార్కెట్ సెప్టెంబర్ చివరి నాటికి రూ. 42.1 లక్షల కోట్లకు చేరుకుంది. ఏడాదికేడాదితో పోల్చితే 11.1 శాతం పెరుగుదల నమోదయ్యింది. మొత్తం యాక్టివ్ రుణాల సంఖ్య స్వల్పంగా పెరగడంతో పాటుగా సగటు రుణ మొత్తం పెరిగింది. దాదాపు 40 శాతం గృహ రుణాలు రూ.75 లక్షల కంటే ఎక్కువ విలువ కలిగినవిగా ఉండటం విశేషం. మొత్తం వినియోగ రుణాల విభాగం 15.3 శాతం పెరిగి రూ.109.6 లక్షల కోట్లకు చేరుకుందని క్రిఫ్ హై మార్క్ తెలిపింది. "ఈ విభాగంలో బంగారంపై రుణాలు వేగవంతమైన వృద్ధిని సాధించాయి. ప్రభుత్వ రంగ బ్యాంక్‌లు విలువ, సంఖ్యలోనూ తమ మార్కెట్ ఆధిపత్యాన్ని పెంచుకున్నాయి. భౌగోళికంగా జనాభా విభాగాలలో మరింత బాధ్యతాయుతంగా విస్తృత ఆధారిత ఆర్థిక సాధికారతను ప్రోత్సహించాయి." అని క్రిఫ్ హై మార్క్ ఛైర్మన్ సచిన్ సేథ్ పేర్కొన్నారు. గడిచిన సెప్టెంబర్ ముగింపు నాటికి కన్స్యూమర్ డ్యూరెబుల్స్ రంగం రుణాల జారీలు మందగించింది.. 10.2 శాతం పెరుగుదలతో సరిపెట్టుకున్నాయని ఆ సంస్థ పేర్కొంది. మొండి బాకీలు, ఆస్తి నాణ్యత అంశంలో వినియోగ రుణాలలో 31-180 రోజులు బకాయి ఉన్న రుణాల నిష్పత్తి జూన్‌లో 3.1 శాతంగా ఉండగా.. సెప్టెంబర్‌లో 3 శాతానికి తగ్గగా.. గతేడాది సెప్టెంబర్‌లో ఇది 3.3 శాతంగా ఉందని ఆ సంస్థ తెలిపింది.

జెసికి అవిశ్వాస నోటీసులు వినతిపత్రం ఇస్తున్న కార్పొరేటర్లు

'ఈ మేయర్ మాకొద్దు'

- 40 మంది కార్పొరేటర్లు వినతి
- జెసికి అవిశ్వాస నోటీసు

ప్రజాశక్తి - నెల్లూరు ప్రతినిధి

'మేయర్ స్రవంతి మా కొద్దు' అంటూ 40 మంది కార్పొరేటర్లు కలెక్టరేట్‌లో వినతి పత్రం సమర్పించారు. సోమవారం టిడిపికి చెందిన కార్పొరేటర్లు నెల్లూరు మేయర్ పోట్లూరు స్రవంతికి వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్లును కలిసి వినతిపత్రం సమర్పించారు. మేయర్ స్రవంతి ఎన్నికై సోమవారానికి నాలుగు సంవత్సరాలు పూర్తయింది. మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆమెను తొలగించడానికి టిడిపి సిద్ధమైంది. ఆదివారం ప్రత్యేకంగా సమావేశం నిర్వహించిన మంత్రి పి.నారాయణ, ఎంఎల్‌ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో కార్పొరేటర్లు సంతకాలు చేసి, అవిశ్వాస తీర్మాన నోటీసులు తీసుకొని ప్రదర్శనగా కలెక్టరేట్‌కు వచ్చారు. జెసిని కలిసి నోటీసులు అందజేసి, సమావేశమై, ఆమెను తొలగించాలని కోరారు. టిడిపి నేత, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ నేతృత్వంలో కార్పొరేటర్లు వెళ్లారు. నాలుగు సంవత్సరాల కాలంలో మేయర్ కేవలం ఏడు కౌన్సిల్ సమావేశాలు మాత్రమే నిర్వహించారని, ప్రజల విశ్వాసం మేయర్ ఎప్పుడో కోల్పోయారని, మేయర్ పదవి అడ్డంపెట్టుకొని ఆమె భర్త జయవర్ధన్ అవినీతి, అక్రమాలకు పాల్పడ్డారని, క్రిమినల్ కేసులు ఎదుర్కొని, జైలుకు వెళ్లారని పేర్కొన్నారు. కార్పొరేషన్‌ను గాడిలో పెట్టేందుకు కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయాలని, నూతన మేయర్‌ను ఎన్నుకుంటామని తెలిపారు.

పైలట్ల శిక్షణ వ్యాపారంలోకి అదానీ గ్రూప్..!

ముంబయి : అదానీ గ్రూప్ విమానయాన రంగంలోని అన్ని అవకాశాలను చేజిక్కించుకోవాలని తీవ్రంగా ప్రయత్నిస్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా తమ అనుబంధ సంస్థ అయిన డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్ ద్వారా పైలట్లకు శిక్షణనిచ్చే సంస్థను ప్రారంభించేందుకు రెడీ అయినట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఇప్పటికే ఈ రంగంలో అగ్రగామి సంస్థల్లో ఒకటిగా ఉన్న ఫ్లైట్ సిమ్యులేషన్ టెక్నిక్ సెంటర్ (ఎఫ్‌టిఎస్‌సి)ని కొనుగోలు చేసేందుకు అదానీ గ్రూప్ సిద్ధంగా ఉందని రిపోర్టులు వస్తున్నాయి. ఈ కంపెనీకి గుర్‌గావ్, హైదరాబాద్, ముంబయిలో సిమ్యులేటర్ సెంటర్లు ఉన్నాయి. హరియాణా, సూరత్, సోలాపూర్‌లో శిక్షణా కేంద్రాలు ఉన్నాయి. ప్రైమ్ ఏరో, అదానీ డిఫెన్స్ సిస్టమ్స్ మధ్య 50:50 జాయింట్ వెంచర్‌గా ఉన్న 'హొరైజన్ ఏరో సొల్యూషన్స్' ద్వారా ఈ కొనుగోలును చేపట్టనుందని తెలుస్తోంది.